# సాంప్రదాయాలు

బలివాడ కాంతారావు



క్రితం దీపావళికి యీ దీపావళికి యెంతభేదం? దీపాల వెలుగు, బాణ సంచాల ఆర్భాటం, హృదయ బంధాల కాంతి క్రితం దీపావళిని వుత్సాహపు వెన్నెలగా మార్చింది. ఆ దీపావళి నాడు వచ్చిన పెద్దలు యీ దీపావళికి మయ్యారు? ఆనాటి ఆహ్లాదవళికే పొగద్దలకివేళ కరువొచ్చిందేమి? వద్దన్నా యింట్లో గుప్పించే మిఠాయి పొట్లాల్లో కనీసం ఒక్కటైనా యీ దీపావళి నాడు యింట్లో లేదేం?

ఎవరో వస్తారని, కనీసం ఒక్కరైనా వచ్చి ఒక మంచిమాట చెవిలో వేస్తారని జగన్నాథం చీకటి పడేవరకూ యెదురు చూసాడు. నిరుడు ఒక్క టపాకాయ కొనలేదు. వద్దన్నా బలవంతంగా యింట్లో వదలినవి. మనుమడు మనుమరాలు కాల్చగా యిరుగుపొరుగు పిల్లలకు పంచేసారు, అలాంటిది యీ దీపావళికి పాతిక రూపాయలిచ్చి టపాకాయలు కొనవలసి వచ్చింది. ఇంట్లో ఏర్పాట్లు చేసుకున్నారు. ఊర్లో యింకా దీపావళి సందడి వుండగానే జగన్నాథం యింట్లో అంతా చప్పబడి పోయింది. నిరుడున్న వుత్సాహం సరదా, ముఖాల్లో వెలుగు కార్య, ప్రతి దీపావళికి వస్తున్న కూతుళ్ళు, అల్లుళ్ళు, వాళ్ల బిడ్డలూ యెవరిలోనూ లేదు.

అధికారంతో వెలిగిన తను యిప్పుడే రిటైరైపోయి కృంగి పోయిన మనిషైపోయానని అనుకున్నాడు. అర్ధరాత్రయినా జగన్నాథంకు నిద్దర పట్టలేదు. వీధిలో పేలుతున్న బాంబులు తన గుండెలో పేలుతున్నట్టు త్రుళ్ళి పడుతున్నాడు. ఈ చేతులలో యెందరెందరు హాయిగా తినడానికి రుచిగా వుండిపెట్టినట్టు యెన్నెన్ని ప్రజాహిత కార్యాలు చేశాడు. రాత్రనక పగల నక నిదానంతో ఒకరు వేలెత్తి చూపించకుండా, శీలాన్నే కిరీటం చేసుకుని ముప్పయ్యేళ్లు గవర్నమెంటు నౌకరీ వెలిగించినవాడు - పింఛనుదారైన తాలి యేడాదిలోనే నామరూపాలు లేకుండా పోయినట్లనిపించింది. టపాకాయలు పేల్చడంలో అజాగ్రత్తతో చేతులు కాల్చుకున్నట్టు - కళ్లు పోగొట్టుకున్నట్టు యీలా వూహించుకున్న బాధతో గిజగిజ గింజుకుంటున్న తనకు ఆ రాత్రి జాగారమై పోయింది.

ఉదయం మామూలుగా లేచి పోయాడు. రిటైరయ్యాక అలవాటైన నాలుగు కిలోమీటర్ల నడకకెళ్ళి వచ్చేటప్పటికి కూతుళ్లు అల్లుళ్లు పిల్లలతో సహా తిరుగు ప్రయాణానికి సిద్ధంగా వున్నారు. పోనీ పైవాళ్లు అలా చేసారంటే యింటివాళ్లకూడా యిలా తనను అవమాన పరచడం సహించలేక పోయాడు. ఈ కోపం అణగదొక్కుకొని మౌనంతో వాళ్ళను సాగనంపాడు. అల్లుళ్లు పరాయివాళ్ళు. కూతుళ్ళకు కనీసం అభిమానం వుండొద్దూ? వాళ్ళకు తెలియక పోయినా కనీసం వీళ్ళయినా యింకా మా నాన్నకు పెన్షను రాలేదని సర్దుకు పోవాలికదా? ఇంట్లో పెళ్ళాం ఎన్నాళ్ళనించో అణచి పెట్టిన అక్కసు రిటైరయిన క్షణం నించి కక్కేస్తోంది. 'ఫలానావాడు మీ కన్నా జూనియర్ మీ కింద ఒకప్పుడు పనిచేశాడు. మిమ్మల్ని దాటేసాడు. ఎలాగ కాటగలిగాడంటారు?' అని ఒకసారి యింకోసారి 'రిటైరయ్యేటప్పటికి ఒక యిల్లు ముక్క సంపాదించ లేకపోయారు. మీ కన్నా పదేళ్ళ వెనుక సర్వీసులోచేరి మూడంతస్తుల మేడ మీ యెదురుగా కట్టించాడు. రంగనాథం మడి కట్టుకుని మీరు దేవున్ని కొలిచినా బాగున్ను. నాచేత పూజలూ పునస్కారాలు మానిపించారు.' ఇంకోసారి 'ఎందుకీ గొప్పలు? ఎవరు మీ నిజాయితీని పల్లకీ యెక్కించి వూరేగించారని? ఎప్పుడితగాడు గద్దె దిగుతాడు యెప్పుడు శని విరగడౌతుందని చూసారు. మీరు దిగాకే పనులు చురుగ్గా సాగుతున్నాయట! ఈ రత్తి పొదుపులు సహించరానివై పోగానే సాగవా? సాగుతాయి. తినడం మరిగిన వాళ్లని ఆపేనుకదా! నేను లేక పోవటం చూసి తెగమేసేస్తున్నారు. ఎంతకని మేస్తారు? ఏనాడో అజీర్ణంతో ఆపరేషను టేబిలు యెక్కుతారులే!"

'మీరు తినలేదు. వాళ్లను తిననియ్యలేదని యేం చేసారు? మీ పెన్షను కాగితాలు యెక్కడికక్కడ తొక్కేలేదా?'

ఈ సూటి ప్రశ్నలో నిజం వుందని వూరుకున్నాడు. ఎలాంటి తప్పు చేస్తే కాగితాలు తిరిగివస్తాయో అలాంటి తప్పులే తన పెన్షను కాగితాల్లో యిరికించారు. తిరిగి ఆ కాగితాలు పంపడానికి తన కిందపని చేసిన బంట్రోతే చెయ్యి తడవంది కదులుతాడా అన్నాడు. అలాంటప్పుడు యెంత కోపమైనా వచ్చింది. తన నిజాయితీతో తను బుస్సందే యేం లాభం? రిటైరయిన రోజునే కోరలు తీసారు కదా!

మనసు మండిపోతోంది. పాత రోజుల్లో యే ఒక్క సంఘటనైనా గుర్తుకు తెచ్చుకుంటే మనసు కాస్త కుదుట పడుతుందేమో? ఏ ఒక్కరి అభిమానాలనైనా తలుచుకుంటే కాస్త మనసు చంచలత్వాన్ని అదుపులో పెట్టుందేమో? తలుచుకుంటుంటే తలదన్నే వూహలే గానీ దారి చూపించే వూహలేం రాలేదు. తలకాయ లోపలకు దూర్చిన తాబేలులా తలెత్తి నిదానంగా నడిచినవాడి తలనే యెవరో కాస్త కోసేస్తున్నట్లనిపించింది. తన చుట్టూ వున్నవాళ్ళంతా త్రాచుపాములై పోతున్నారు. తల పట్టుకున్నా తల నొప్పి తగ్గుతుందా? రత్నాల్లా మెరిసే ఆలోచన లిచ్చేయీ మెదడు యిప్పుడు రాళ్ల పోగులతో నిండిపోయిందేమి? ఉద్యోగ భారంతో వున్నరోజుల్లో మల్లియలా వెలుగుతుంటే మనసు యిప్పుడు యేభారం లేకుండా సక్రంగా వెర్రిగా పరుగు లిడుతుందేమి? ఏదో యింపుగా నున్నది చూసినా మనసు మారుతుం దేమోనని ఫొటో ఆల్బమ్ తీసాడు. చిన్ననాటినుంచీ పెరుగుతూ, తన జీవితం నిదానంగా నిజాయితీల దారంతో గుచ్చిన పూసలపేరులా వుంది. గర్వ పడవలసింది తనెందుకేడుస్తున్నాడు?

నెత్తిన నోరుపెట్టుకొని అంతా పెత్తనం తన మీద సాగిస్తున్నారన్న బాదేమో? లేక జీవితంలో తారసపడ్డ యింతమంది తనకెందుకు వ్యతిరేకులై పోయారన్న అక్కసా? తన క్రింద పనిచేసిన బంట్రోతునించి తను తాలి

కట్టిన భార్య వరకూ యిన్నాళ్లూ తన అధికారాన్ని ఆరాధించారు. కాని తన వ్యక్తిత్వాన్ని కాదని తట్టగానే శరీరం కంపించింది. కంపించిన శరీరంపై యింటి కప్పునించి యేదో నెత్తిమీద పడింది. రాలిన సున్నం ముక్క తలమీద చెయ్యిపెట్టి ఆ ముక్కతీసి చేతిలో పట్టుకునే సరికి తలలో ఒక్క మెరుపు మెరిసింది.

ఆ సున్నం ముక్కనుచూస్తుంటే కన్నీటి బొట్టే పైనుంచి రాలినట్లనిపించింది. తన తండ్రే పైనించి కన్నీటిబొట్లు రాల్చాడా? వద్దన్నా తలపులు వెనుక రోజులకు పోయాయి. జగన్నాథంకు యూనివర్సిటీలో దొరికిన విద్య. వ్యక్తుల సాంగత్యంతో ఒక తీవ్రవాది - రాడికల్ అయి కూర్చున్నాడు. వడుగప్పుడు వేసిన జంధ్యం వూడబీకేస్తే తండ్రి కొక్క కొడుకువి. ముందుకు నివ్వు యింతనీరు పోస్తే నాకందుతుంది 'జంధ్యం వేసుకో నాయనా' అని బతిమాలాడు. ఆ రోజునుంచి తండ్రి శత్రువయ్యాడు. తండ్రి తన మీద అరవ లేదుగానీ తండ్రిమీద తను అరిచాడు. అలా అరచినా నీకూ నాకూ సంబంధం తెగిపోయిందని తండ్రి అనలేదు. తన గతించిన భార్యతో ఆగిపోయిన పూజలు - పునస్కారాలు కోడలు వచ్చింది కదా కొనసాగుతుందంటే యింట్లో ఇంకో పోట్లాట. ఈ నమ్మకాలు నాకు లేవు. ఇదంతా బూటకం. లేని దేముడికి లంచం యిస్తున్నారు. ఇంతకన్నా దండగ యింకొకటి లేదు అన్నాడు జగన్నాథం. ఎవరి నమ్మకం వాళ్లది. నివ్వు నమ్మవద్దు. కోడలు నమ్ముతున్నది. కోడలు కమ్మని గొంతుతో సంకీర్తనలు పాడుతుంది. పాడనీ అని బ్రతిమాలాడు. కనబడ్డదే నిజం. కనపడనిది అబద్ధం. అన్న తత్వంలో జగన్నాథం, తండ్రి యీ కోర్కెకూ ఒప్పుకోలేదు. ఐనా తండ్రి వస్తూ పోతుండే వాడు. మనుమరాళ్ళతో ఆడుకునేవాడు. వాళ్ళకు చేతిలో, చెవిలో మెడలో యేమీ లేదని యేదో చిన్న వస్తువులే చేయించి తెచ్చి వేస్తే మరుచటి రోజే తియ్యించేసేవాడు.

'ఓరేః నా కష్టార్జితంరా.......ఆడపిల్లలురా! అలా చేయ్యడం మంచిపని కాదు నాయనా.'

'ఆ పాకలో బతికేవాళ్లు బంగారు గాజులు ధరించినప్పుడు మీ మనుమరాళ్లు ధరిస్తారు లెండి: "

తండ్రినో ఛాందసునిగానే జగన్నాథం ఆతను బతికున్నంత కాలం చూసాడు. అతని చావురోజు ఇప్పుడు జ్ఞప్తికి వచ్చింది. దీపావళికని ఆ వయసులో రైలు మీద వచ్చాడు తను విజయవాడలో వుంటే పిల్లలకు టపాకాయలు, బట్టలు, మిఠాయిలు, పళ్లు యేవేవో తీసుకువచ్చాడు. వాళ్లతో పాటు సరదాగా మతాబాలు కాల్చాడు. విష్ణు చక్రాలు తిప్పాడు. పిల్లల్లో పిల్లడయ్యాడు. సరిగ్గా దీపావళి దాటిన మూడోరోజు ఉదయమే తలతిరుగుతోందిఅన్నాడు. మంచంమీద మళ్ళీ వాలబడుతూ దగ్గరేవున్న కొడుకుతో ఫరవాలేదు బాగుంది, అంటూ 'నాయనా' అని పిల్చాడు. కొడుకుతో సాంప్రదాయం అన్నది తరతరాల అనుభవ సారంరా. ఇంగ్లీషు వాళ్లకీ - నీకు రాడికల్ వూహలిచ్చిన జాతికీ వాళ్ల వాళ్ల సాంప్రదాయాలు వాళ్ళ కున్నాయి. అలాంటి సాంప్రదాయాల నించే కొత్తదనం పుట్టుంది. కొత్తనిచూసి పాతని మరచి పోలేం."

అంతే మరేం చెప్పలేదుగానీ మరోగంట తరువాత 'నాకు కలవైంది, నాకు సంక్రమించిన సాంప్రదాయాన్ని నీ పరం చేస్తున్నా నన్నాడు. కొడుకు యేమంటాడోనని కళ్లు అప్పచెప్పి చూస్తున్న తండ్రికి తృప్తి నివ్వాలని కామోసు జగన్నాదం అలాగే అన్నట్లు తలవూపాడు. తండ్రి చిరునగవుతో తనువు చాలించాడు.

ఆ నవ్వును ఆ రోజే మరచి పోయాడు. ఆ నవ్వు అతనితోనే చచ్చిపోయిందని అనుకుంటే మళ్ళీ యీరోజు ఆ నవ్వు చావలేదు. బ్రతికుంద స్పురించింది. ఆ నవ్వు యీక్షణంలో నవ్వినట్లే వుంది. ఆ రోజు అర్థం కానినవ్వు ఇన్నియేళ్ళ తర్వాత యీవేళ ఆనవ్వుయొక్క అర్థం తెలుసుకున్న అనిపించింది. ఆ నవ్వులో విజ్ఞానం వుంది. సాంప్రదాయపు తళుక మెరుపే ఆ నవ్వు అతని ఆఖరి దీపావళినాడు మనుమరాళ్లకు దీపావ యెందుకు చేస్తారో చెప్తూ " ఒకడి గొప్పను గుర్తుంచుకోడానికే ఎవరా ఒకడు దుష్ట శక్తిని హతమార్చి లోక కళ్యాణం సాధించినవాడు మన సాంప్ దాయాన్ని సంరక్షించిన వ్యక్తి.

ఆ మాటలు యిన్నాళ్ళయినా తనకెలా జ్ఞప్తికి వున్నాయి. తన తం యిన్నేళ్ళయి గతించినా యింకా ఇంట్లో వుండి ఈ మాటలంటూ ఆ నగవ నొలకబోస్తూ వున్నట్లే వుంది. అతను బ్రతికుండగా పలికిన గొంతుకన అప్పుడే పిసికి వేసాననుకున్నాడు. అందుకే అతని మాటల్లో దాగిన కోరికల నొక్క దానికీ తల ఒగ్గలేదు. ఇప్పటికీ తనకు జంధ్యం లేదు. ఈ నాటి గతించిన తండ్రికి తద్దినం పెట్టలేదు.

ఈ నాటికి ఆ గొంతుక తరతరాలకు నిలిచే గొంతకనిపించింది. ఈ వేళనే తనకెందుకలా అనిపించింది? కొడుకు నిరాదరణకు లెఖ్ఖచేయకుండ రక్త సంబంధంతో వుప్పొంగిన అభిమానం అతనిది. ఆ అభిమానంతో కట్టిన యీ యిల్లే అతను వదలకపోతే తను యీ సరికి వీధిలో వుండే వాడు తన నీతి నిజాయితీలు తన రాడికల్ దృక్పధం యివేవీ తనకో యింటి కప్పును ప్రసాదించేవి కావు. అలాంటి అభిమానాన్ని యిన్నాళ్లు తలుచ కోకుండా యెలా వుండగలిగాడు? కనీసం యేడాదికి ఒక్కసారి అతన్ని తలచుకొని అతని గొప్పను గుర్తించుకోలేదు. అతని పుట్టిన రోజునో వర్థంతి రోజునో....ఒక్కసారి తలుచుకుంటే....తను యిది చెయ్యకపోతే తన బిడ్డలు తను గతించిన మరుచటి రోజే మరచిపోరా? తన తండ్రి చెప్పిన సాంప్రదాయం విలువ అర్థమైనట్లనిపించింది.

దానితో మనసు శాంతించింది. లేచి పురోహితుని దగ్గరకు వెళ్ళాడు. పదిహేనేళ్లనాడు గతించిన తండ్రి తద్దినం మరుచటి రోజు చెయ్యడానికి యేమేమి కావాలో తెలుసు కున్నాడు. దీపావళి వెళ్ళిన మూడోరోజు తండ్రికి తద్దినం పెట్టాడు. అతని అభిమానాన్ని తలచుకోడానికి తద్వారా తన వంశంలో ఒక గొలుసులో లింకుగా వుండి పోడానికి.... సాంప్రదాయాన్ని మన్నించాడు. ❋

